బాల విజ్ఞానం 6.

ఎలెక్ట్రాన్‌లూ - వాటిపరిధులు

న్యూక్లియస్‌చుట్టూ గ్రహాలు తిరిగే మాదిరిగా పరమాణువు మధ్యభాగం చుట్టూ ఎలెక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయనీ, ఎలెక్ట్రాన్లు క్రమం తప్పకుండా నే పోటు కేంద్రంకన్న చాలా జాస్తిఅనీ - న్యూక్లియస్‌ని పోల్చితే గ్రహాలు ఆక్రమించుకున్న చోటులాగే - మనం తెలుసుకున్నాం. క్షేత్రదశలో ధన విద్యుత్తుగల ప్రోటాన్లు, బాలు ఏవిద్యుత్తూ లేని న్యూట్రాన్లు - ప్రోటాన్లంత బరువుగలవే - ఉన్నాయని కూడా తెలుసుకున్నాం.

ఒక పరమాణువు కేంద్రాలకు చెందిన ఒక శాస్త్రజ్ఞుడు, అణువుకి మొదలై జీవశాస్త్రానికి సంబంధించిన ఎలెక్ట్రాన్లకు సంబంధించిన రసాయన శాస్త్రం ఈ రసాయనశాస్త్రంగురించి ఇది వరకు కొన్ని సంగతులు తెలుసుకుని ఉన్నామే, వాటికీ పరమాణువులో ఈ దే ఎలెక్ట్రాన్లకూ గల సంబంధం తెలుసుకుని ఆ తరవాత పరమాణువు కేంద్రం సంగతి విశదంగా.

గడచిన రెండు విషయాలూ సంక్షేప్తంగా చేస్తాను. మెండెలీఫ్ మూలపదార్థాల పట్టిక తయారు చేశాడుగదా; దానిలో ఖాళీ స్వయం అడ్డగళ్ళు, నిలువుగళ్ళు ఉంటాయి. అడ్డగళ్ళ సంఖ్య పైనుంచి కిందికి ఒకటిగా ఉండేదు. మొదటి అడ్డవరస ఒకటే ఉంటుంది. అందులో హైడ్రోజెన్ ఉంటుంది. దాని కింద అడ్డవరసలోనూ మూడో అడ్డవరసలోనూ ఎనిమిదేసి గళ్ళుంటాయి. ఆ కింది వచ్చే రెండు అడ్డవరసలలో పద్దెనిమిదేసి గళ్ళుంటాయి. ఆరవ అడ్డవరస 32 గళ్ళుంటాయి మిగిలినవి అఖరువరసలో ఉంటాయి.

ఇలా వేసినట్టయితే ఒకే రకం రసాయన స్వభావంగల పదార్థాలన్నీ ఒకే నిలువు వరుసలోకి వస్తాయి.

మీకు జ్ఞాపకం చేయతోచిన రెండోవిషయం ఈ పట్టులో ఒక్కొక్క గడి దాటినకొద్దీ పదార్థాల పరమాణువులో ఒక్కొక్క ఎలెక్ట్రాన్ జాస్తి ఉంటుందన్న

పైన చెప్పిన మూలపదార్థాల జాబితాలో గట్లనుబట్టి శాస్త్రవేత్తలు ఈ విధంగా ఊహించారు:

1. ఎలెక్ట్రాను కేంద్రం చుట్టూ కొన్ని పరిధులలో తిరుగుతూ ఉంటాయి మొదటి పరిధిలో రెండు ఎలెక్ట్రాన్లకు చోటున్నది. రెండవ పరిధిలోనూ, మూడవ పరిధిలోనూ ఎనిమిదేసి ఎలెక్ట్రాన్లకు చోటు ఎలెక్ట్రాన్లకు జాగా ఉన్నది. రెండు హైడ్రోజెన్ పరమాణువులలో గల రెండు ఎలెక్ట్రానులూ ఈ జాగాను భర్తీ చేస్తున్నాయి.

మనం వాడుకునే సున్నం తీసుకుందాం ఇందులో ఒక కాల్షియం పరమాణువూ, ఒక ప్రాణవాయువు పరమాణువూ చేరి ఆణువులున్నాయి. ప్రాణవాయువు ఎలెక్ట్రాన్లకు జాగా ఉన్నదనుకున్నామే ఆ రెండు ఎలెక్ట్రాన్లనూ కాల్షియం అందిస్తున్నది దాని పరమాణువులో 20 ఎలెక్ట్రాన్లున్నాయి. ఇందులో 2, 8, 8 మొదటి మూడు పరిధులలోనూ చేరిపోగా 2 ఎలెక్ట్రాను నాలుగో పరిధి మిగిలిపోయాయి. వీటి ప్రాణవాయువు పరమాణువు తనలో తీసుకుంటుంది

ఈ ఉదాహరణ అన్నిటినీ బట్టి మిశ్రమ పదార్థాలు ఏర్పడ కూడా పూస్తారు

ఈ అస్థిర మిశ్రమపదార్థాల్లో సోడియం క్లోరిన్ లేక బ్రోమిన్ లేక అయొడిన్ చేరి ఉంటాయి. క్లోరిన్, బ్రోమిన్, అయొడిన్‌లు ఒకే నిలువుగళ్ళలో ఉండేవి వాటి పరమాణువులన్నిటి వెలవలి పరిధిలోనూ ఒక్కొక్క ఎలెక్ట్రాన్ మిగిలి ఉంటుంది. వెండి పరమాణువు 47 ఎలెక్ట్రాన్లున్నాయి. దీని వెలవలి పరిధిలో ఎన్ని ఎలెక్ట్రాన్లు ఉన్నదీ మీరిస్తాను లెక్కపెట్టగలరు 11 ఎలెక్ట్రాన్లు!

ఈ పరిధిలో ఉండవలసినవి 18 ఎలెక్ట్రాన్లు అసలే ఏడు ఎలెక్ట్రాన్లు తక్కువ ఉన్నాయి. అలాటి పరమాణువు ఒక ఎలెక్ట్రాన్ తక్కువగా ఉన్న పరిధి గల పరమాణువులో కలుస్తుంది "సంయోగం" పొందుతుంది

ఈ ఎలెక్ట్రాన్ పరిధులు సరిచి మరొక్క విషయం కూడా తెలుసుకుని ఈ విషయం వదిలేద్దాం

పదార్థం సహజస్థితిలో విద్యుత్తును ప్రదర్శించదు. అయినా మనం పదార్థంనుంచి విద్యుత్తును సాధిస్తున్నాం. గాజుదండలు సిల్కు వస్త్రంతో రుద్దినప్పుడు గాజుపరమాణువుల వెలవలి పరిధిలోగల ఎలెక్ట్రానులు విడిపడుతున్నాయి

అలాగే బాటరీలో ధన, ఋణ విద్యుత్తులుగల కణాలే వేరుపడుతాయి. అలా విద్యుత్తుతో కూడి కణాలను "అయోన్"లు అంటారు.

మబ్బులలో - ముఖ్యంగా నర్సించే మబ్బులలో - అయోన్లు అపరిమిత సంఖ్యలో ఏర్పడుతూ ఉండాలి. అందుకే వాటిలో మెరుపులు వస్తాయి.

గాలిలో 60 మైళ్ళ ఎత్తు నుంచీ అయోన్లు మండలం ఎగువకు విస్తరించి ఉన్నది. రేడియో స్టేషన్లనుండి బయలుదేరే రేడియో తరంగాలు ఈ మండలానికి తగిలి వెనక్కు వస్తాయి. అక్కడి గాలిలో సూర్యకాంతియొక్క ప్రభావంవల్ల అయోన్లు ఏర్పడుతున్నాయి.

ఉత్తరదక్షిణ ధృవప్రాంతాలలో ఈ అయోన్ల మండలం ఒక్కొక్కప్పుడు తెరలలాగా ప్రకాశం ఏర్పడి చూడటానికి అత్యద్భుతంగా ఉంటుందట.

సోడియం, పొటాసియం, లిథియంలలాటి పదార్థాల పరమాణువుల వెలవలి పరిధిలో ఒక్కొక్క ఎలెక్ట్రానే ఉన్నది. అందుచేత ఈ ఎలెక్ట్రానును అతిసులువుగా లాగివెయ్యవచ్చు. అప్పుడు మిగిలిన పరమాణువులో ఒక ధనవిద్యుత్తు ఏర్పడుతుంది.

అలాగే వెలవలివలయంలో ఉండేవి ఎలెక్ట్రాన్లుగల పరమాణువులనుంచి మరికొంచెం కష్టంతో ఆ ఎలెక్ట్రానులను వేరుచేసి మిగిలిన పరమాణువులలో రెండేసి ధన విద్యుత్తులు కలిగించవచ్చు.

పైన చెప్పిన దానికి వ్యతిరేకం కూడా చేయవచ్చు క్లోరిన్, క్లోరిన్ అయోడిన్‌ల పరమాణువులు వెలివలివరిధిలో ఒక్కొక్క ఎలెక్ట్రాన్ లోపించి ఉన్నది. దీనికి ఆ ఎలెక్ట్రానును అందించి ఆ పరమాణువులకు ఒక్కొక్క ఋణ విద్యుత్తును కలిగించవచ్చు.

అందుకే ఉప్పును నీటిలో కలిపితే వెంటనే అయోన్లు ఏర్పడతాయి. వాటి ద్వారా విద్యుత్ప్రవాహాన్ని కలిగించవచ్చు. ఉప్పులో సోడియమూ, క్లోరినూ చేరిఉన్నాయనీ, వాటి వెలవలి పరిధులలో గల ఎలెక్ట్రాన్లు సమంగా పద్దుకున్నాయనీ మనకు తెలుసు. ఆ ఉప్పును నీటిలో కరిగించి నప్పుడు సోడియమూ, క్లోరినూ తాలూకు పరమాణువులు వేరవుతాయిగాని అవి ఇచ్చిపుచ్చుకున్న ఎలెక్ట్రానులు వేరుకావు అందుచేత సోడియం పరమాణువు ఒక ధన విద్యుత్తుతోనూ, క్లోరిన్ పరమాణువు ఒక ఋణ విద్యుత్తుతోనూ సంపాదించుకుని సంతానానికి బయలుదేరతాయి. ఋణ విద్యుత్తుల సన్నిటినీ ఒక చోటికీ, ధనవిద్యుత్తులన్నిటినీ ఒక చోటికీ, చేర్చి మధ్య "వాహిక" అమర్చితే దానిలో విద్యుచ్ఛక్తి ప్రవహిస్తుంది.

పరమాణువులో ఎలెక్ట్రాన్ అతిసూక్ష్మమైనది. పరమాణువులలో ఉండే ఎలెక్ట్రానులు కూడా వెలవలివరిధిలో ఉండేవి మాత్రమే రసాయన సంయోగంలోనూ విద్యుత్ప్రవాహాలలోనూ ప్రధానపాత్ర వహిస్తున్నాయి. అందుకే రసాయనికంగా మనకు లభించే శక్తి - బొగ్గులూ, కట్టెలూ, నూనెలూ కాలటంవల్ల ఏర్పడేది - చాలా అల్పమైనది. ఎలెక్ట్రాను ప్రవాహంగా కదలటంవల్ల విద్యుచ్ఛక్తి శాస్త్రహెచ్చుస్థాయిలో ఉన్నది.

ఎరమాణువులో ఉన్న అసలు శక్తి వేరే ఉన్నది!

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

లన్నిటికీ పరమాణువులు వెలవలి పరిధిలో ఒకే సంఖ్యగల ఎలెక్ట్రాన్లుండాలి. ఉదాహరణ: హైడ్రోజెన్, లిథియం (3) సోడియం (11) పొటాసియం (19), రుబిడియం (37) వగైరాం వీటన్నిటిలోనూ బయటి పరిధిలో ఒకే ఎలెక్ట్రానుంటుంది

4. బయటి పరిధిలో ఎలెక్ట్రాన్లకూ కొన్ని ఖాళీలు గల మూలపదార్థాల అణువులూ, ఆ ఖాళీలను సరిగా సంగమూల పదార్థాల అణువులూ అతిదృఢమైన మిశ్రమపదార్థాలు ఏర్పడటానికి ఏర్పడుతాయి.

ఉదాహరణగా మనం నిత్యమూ వాడే ఉప్పును తీసుకుందాం. ఉప్పు అణువులు ఒక సోడియం పరమాణువూ, ఒక క్లోరిన్ పరమాణువూ చేరి ఉన్నాయి. సోడియం పరమాణువు వెలవలి పరిధిలో ఒక్క ఎలెక్ట్రానుకు ఉన్నదనుకున్నాం గదా క్లోరిన్ పరమాణువు వెలవలి పరిధిలో సరిగా ఒక్క ఎలెక్ట్రానుకు మాత్రమే చోటున్నది. క్లోరిన్ ఎలెక్ట్రాను సంఖ్య 17. వాటిలో రెండూ, ఎనిమిదీ ఎలెక్ట్రానులు మొదటి రెండు పరిధులలో నించగా, మరి ఎనిమిది ఎలెక్ట్రాన్లకు చోటుగల మూడవ పరిధిలో 7 ఎలెక్ట్రాన్లే ఉన్నాయి అందుచేత సోడియం పరమాణువూ, క్లోరిన్ పరమాణువూ దృఢమైన మిశ్రమ పదార్థం (ఉప్పు)గా ఏర్పడుతున్నాయి.

నీకు మరొక ఉదాహరణ నీటి రెండు హైడ్రోజెన్ పరమాణువులో, ఒక ప్రాణవాయువు పరమాణువూ ఉన్నాయి. ప్రాణవాయువు పరమాణువులు ఎలెక్ట్రాన్ల సంఖ్య 8. ఇందులో రెండు మొదటి పరిధిలో ఆరు ఎలెక్ట్రానులున్నాయి. మరి రెండు ఎలెక్ట్రాను పరిధులు ఎలా ఉపయోగపడుతున్నాయో సులువుగా ఊహించవచ్చు.

మూలపదార్థాల పట్టిక యొక్క నిలువుగళ్ళలో ఉండే పదార్థాలలో ఏ ఒకటి ఇంకొకటి పక్కగడిలో ఉండే ఏ ఒక్క పదార్థంతో దృఢమైన మిశ్రమ పదార్థంగా చేరగలిగినా మిగిలినవి కూడా అలాగే చేరగలుగుతాయి. ఉప్పులో సోడియం, క్లోరిన్ ఉన్నాయి. సోడియం నిలువుగళ్ళలో పొటాసియం ఉన్నది క్లోరిన్ నిలువుగళ్ళలో బ్రోమిన్ అయొడిన్ ఉన్నాయి. అందుచేత పొటాసియం క్లోరిన్, బ్రోమిన్, అయొడిన్‌లతో సులువుగా కలుస్తుంది

స్థిరమైన మిశ్రమ పదార్థాలాగే అలాగే అస్థిరమైన మిశ్రమ పదార్థాలు కూడా మనం తయారు చేయవచ్చు అంటి అస్థిరమైన పదార్థాలతో ఎలాగానికి ఏం పని ఉంటుందను కుంటారు! వాటితో ఒక్కొక్కప్పుడు చాలా పని ఉంటుంది.

మన నాగరికతకూ విజ్ఞానానికీ అతి ముఖ్యమైన ఫోటోగ్రాఫులను తీసుకుందాం. ఫోటోలను తీయటానికి ప్రత్యేకమైన ఫిలిమును ఉపయోగిస్తాము. సినిమాలు తీయటానికి మనదేశం అనేక కోట అడుగుల ఫిలిమును ఉపయోగిస్తున్నాం.

ఈ ఫిలిం పైన పూసేపూత అస్థిరమైన మిశ్రమపదార్థం. అది చీకటిలో ఉన్నంతవరకూ చెక్కుచెదరకుండా వుంటుంది ఎంత ఖద్దరుగుడ్డ వెలుతురు దానిమీద ఎడినా అది కాస్తే విచ్చిపోతుంది.

ఇలాటి పూసిన ఫోటోలు "ప్రింటుచేసే" కాగితాలపైన

'దారా'

పి. యు. ఖాన్

పూర్వం పర్షియా దేశమును "నదీర్ షాహు" అనే రాజు పరిపాలిస్తుండేవాడు. అతడు స్వతహాగా పరాక్రమశాలి. బలవంతుడు. అనేకమంది రాజులు ఓడించి, వారి రాజ్యాధికారాన్ని తీసుకుని 'షాహు' కీర్తులు తన సుఖసౌఖ్యాలు తన మాన్యులకు యొక్క కీర్తి కాపాడుకొనేవాడు. అతడు జాలి, దయ లేనివాడు. పౌరులు తనకు తప్పక సేవలు చేసేవారు. ఎల్లప్పుడూ తన స్వార్థ కోసం ప్రాకులాడుతూ ప్రజలపై అధికారాన్నలు బలవంతంగా వసూలు చేసేవాడు. కుంగ్రేలు, ఉద్యోగులు తమ యిష్టమొచ్చిన రీతిగ అలవాటుతో, ప్రజల్ని పీడించి పిప్పి చేసేస్తు జేవారు. అనేకమంది రాజ్యాలు ని ప్రజలంతా అనేక బాధలు పడుతూ వుండేవారు. వారి సుఖ సౌఖ్యాలు విచారించే దిక్కు లేకుండా పోయింది.

ఆ సమయంలో "దారా" అనే ఒక గొప్పవారి కుటుంబానికి ప్రముఖుడు ప్రక్కన వుండేవాడు దారా గొప్పవాడైనా తన ప్రజలు క్షేమం కోరుకు ఎలా పట్టేదేమో అని గొప్పవారి వుండలి చిట్టు, ప్రజల్ని గూడా తప్పుడు మార్గాలనుండి సన్మార్గాలకు అతిమీరుతుంతో మందలిస్తూ వుండేవాడు అనేవిధంగా అధికారుల దౌర్జన్యాలకు, కర్తలకు మోసాలకు, దొంగల బాధలకు ప్రజలు బలికాకుండా యెల్లప్పుడూ వుండేవాడు ఇదంతా విన్న చుట్టుపక్కల గ్రామాలకు తమ గ్రామాలకుగూడా రక్షణ కోసం పెట్టరపించినా కోరారు. ప్రజా సేవకుడూ, రక్షకుడూ అయిన దారా వారి అభిమతిమేరకు తన తోడిచారి రక్షణభార గూడా తానే వహించాడు దారా అనుచరులు ప్రజలకు తమకు సహాయపడుతూ, విధులను తెలియజేశారు. బీదలకు, సాదలకు అనేక సహాయ సహకారాలు ఏర్పాటు చేయించాడు అనుచరులను ప్రజలు తా అతి సంతోషంతో ఎంతో గౌరవభావం వెలుబుచ్చేవారు.

అద్దిలోజులకే "షాహు - నదీర్ షాహు" చనిపోయాడు. తన్నటి ప్రజాభిమత ప్రకారం అతని కొడుకు "అబుల్ - షాహు" సింహాసనాన్ని ఆక్రమించాడు. తండ్రిలాగ కాకుండా అబుల్ చాలా తెలివిగలవాడు, గొప్ప వ్యవహారదక్షుడు అని పేరుపొందాడు. ప్రజలంతా అతనికి బ్రహ్మరథం పట్టారు.

ఇట్లా కొన్నాళ్లు జరిగిన తర్వాత, అబుల్ షాహు, దారా గొప్పతనం, ప్రజాసేవ, ప్రజారక్షణా - విన్నాడు అతనికి ఎన్నో కానుకలు పంపి సంతోషం తెలియజేస్తూ పంపించాలనుకున్నాడు. కాని, యింతలో దారా యొక్క ప్రజాసేవను, నిస్వార్థతనూ అతనికి ప్రతి ఘటనలూ చేరుతూనే ఉండేవి. మిత్రులూ, బంధువులు, ముఖులూ ఒకవైపు రాజుదగ్గర తెలిపి ఎన్నో కానుకలూ, కట్నాలు పంపించి ఎంతగానో ముఖస్తుతి చేసి దారా మీద రకరకాల చాడీలు అన్నారు.

అతని దౌర్జన్య కాండలకు ప్రజలు బలైపోతున్నారని చెప్పారు. రాజు యిదంతా విని దారా పరీక్షించదలచాడు వెంటనే తన రాజ్యంలోని ఒక రాష్ట్రాన్ని దారాకు పరిపాలించమని రాజు ఆజ్ఞాపించాడు. దారా రాజుగారి ఆజ్ఞ శిరసావహించి ఆ రాష్ట్ర పరిపాలన భారాన్ని తనభుజస్కంధాలపైన పెట్టుకున్నాడు. 'దారా' అనుటి రోజునుండి ఆ రాష్ట్రానికి అధిపతి అయ్యాడు. ఏకాంత తన సుఖాన్ని, ధనాన్ని విస్మరించకుండా ప్రజల్ని కన్నబిడ్డల వలె పాలిస్తున్నాడు. వ్యవసాయం అభివృద్ధికి ఏర్పాటు చేసుకున్నాడు. బీద ప్రజలకు ఉచితంగా భూములు పంచిపెట్టాడు దేశ బలం పెంచడానికి పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నాడు. ఉద్యోగులకు జీతాలు పెంచి వారికి తగిన సమయానికి ఏర్పాటు చేశాడు బీద ప్రజల తలపైన వున్న ఋణమంతా పన్నుల భారాన్ని పూర్తిగా నిర్మూలించాడు అధికారులు లంచాలు తీసుకుడానికి కట్టుదిట్టం చేశాడు. ఈ విధంగా దారా పరిపాలన పాలు పోంది.

దారా పరిపాలన మూలంగా ప్రజలు అదని ఉద్యోగులు, తమ మోసాలు సాగని వ్యాపారస్తులు, తమ దౌర్జన్యాలు వీలుకాని దుండగులు - భయపడిపోయారు. దారా తో వారికి దారుణమైన కోపం, ద్వేషం పుట్టింది. ఒకవైపు యీదుష్టులంతా ఏకమై తమ అక్రమాలకు, అన్యాయాలకు అడ్డుగా వున్న దారాను ఎంపాలనా పేరిట నుండి పీడించేయాలనుకున్నారు. వెంటనే అంతిమార్థాన్ని లేవదీసారు. చాటుమాటున హత్యకాండకు మొదలెట్టారు. పన్నులు ఎగవేసారు. పరిశోధించి వారి జుదగ్గరకు వెళ్ళి ఎంతో కుశలమడిగి, విలువైన వస్తువులు సమర్పించి, ముఖస్తుతులు చేశారు "మహారాజా! దారా చాలా అన్యాయ చేస్తున్నాడు. ఎంత యివ్వనిదే ఏపని చేయించడంలేదు. ప్రజలకు ఆర్థికంగా చాలా బాధ పడుతున్నారు. ప్రజలు కట్టవలసిన పారితోషికం చెల్లించిన ధనాన్ని దారా తన స్వార్థానికి వినియోగించుకుంటున్నాడు. ఆ ధనాన్ని ఒంటెమీద ఒక పెద్ద పెట్టెలో పెట్టి వుంచుకున్నాడు. ఆ పెట్టెకు ఎప్పుడూ తాళం వేసుకుంటాడు." ధర్మరాజులు, తమరు యీ దీనుల్ని ఆ భయంకర పరిపాలన నుండి రక్షించాలి! మా కు శరణు లేదు! తమరే స్వయంగా పరిపాలనా భారాన్ని వహించాలి!" అని చెప్పి, "మహారాజా! తమరొక పారి స్వయంగా దారాను పిలిపించి ఆ పెట్టెపైన వున్న పెట్టెను పరీక్షించండి! చాలు దారా పరిపాలనా అవకతవకలు బయటపడి పోతుంది మహాప్రభువులు రుమ్ముల మన్నించి తమ క్షేమం! తమయొక్క రాజ్యక్షేమం! మరే ఈ అబద్ధాలు కోరి, దేశప్రజల క్షేమాన్ని రక్షించవలసిందిగా ప్రార్థిస్తున్నాం" అని అంటూ సాష్టాంగ నమస్కారం చేశారు.

ఇదంతా విన్న రాజు తన వంశపారంపర్య ప్రకారం, త్యాగధనుడు, నిస్వార్థపరుడు, ధర్మపరిపాలకుడైన దారాను శంకించాడు. నీచుల చాడీలకు విలువ యిచ్చాడు అదంతా నిజమని భావించాడు. వెంటనే దారా రాష్ట్రానికి పయనమయ్యాడు. మహారాజు ఆకస్మాత్తుగా తన రాష్ట్రాన్ని దర్శించేందుకు దారా చాలా సంతోషించి వెంటనే గొప్ప సేవకుతో, అమిత గౌరవంతో ఆహ్వానించాడు. దారా తన వెంట తనకుమతి ప్రియమైన ఒంటెమగూడా తెచ్చుకున్నాడు సమయంలో. రాజు ఇదంతా గమనించనట్టు నటించి దారా పక్కనే వున్న ఒంటెని ముఖ్యంగా దానిమీద వున్న పెద్ద పెట్టెను చూశాడు. వెంటనే రాజుకు ఎక్కడలేని కోపం వచ్చింది. దారాను నిలదీసి క్రోధిగా నిర్ణయించుకున్నాడు వెంటనే ఒంటె కర్ర పెట్టెను పగులగొట్టి అందులోవున్న విషయమేమిటో పోయిండి!!" అని అన్నాడు. వెంటనే పైనివన్నీ ఆ పెట్టెలో తెరవాలి. కాని కోపోద్రేకంతో మండిపడుతున్న రాజు అందులో (పెట్టెలో) కేవలం పాత బట్టలు, చిరిగిన పాతపవిత్ర గ్రంథాలు వుండటం చూశాడు. రాజు ఆశ్చర్యానికి అంతులేకపోయింది. వెంటనే దారా ముఖంవైపు చూశాడు. నిస్వార్థత ... నిరపరాధి ... దారా...మనయంతో ప్రభువైపు చూశాడు. రాజుసిగ్గుతో తలవాల్చాడు. వెంటనే 'వారి'పై ఎన్నో చాడీలు చెప్పి, తన ముఖస్తుతిచేసి, ఒక్కడకు రప్పించిన ప్రాణులపైనుండి మండిపడుతూ "ఈ నీచుల్ని శిరచ్ఛేదం చేయండి" అని అన్నాడు.

వెంటనే దారా సంతంతా గ్రహించి, "ప్రభూ వారిని మన్నించండి. వారు కేవలం భ్రష్టపడ్డారు" అని వేడిమాలంగానే నేను వారి పాలన ప్రజలకు యిష్టంగా, తృప్తికరంగా పరిపాలించగలుగుతున్నాను" అన్నాడు. తన చిరిగిన పాతబట్టలను, పాత గ్రంథాలను చూపిస్తూ. రాజు సంతోషంతో దారాను హృదయపూర్వకంగా అభినందించి "దారా!" నిజమైన ప్రజాసేవకుడవంటే నీవేనుమా?" అన్నాడు. వెంటనే దారా "ప్రభూ! ప్రజల్ని సేవించడం అనే భాగ్యం అందుకే లభించదనే విషయం తమకు తెలియంది కాదు ఏ ప్రభువైనా స్వార్థంతో, తన కీర్తి కోసం ప్రాకులాడితే కేవలం ప్రజలు ఏకాకులై నా అతన్ని నిర్మూలించగలరు. ప్రజాపరిపాలకుల్ని కాపాడుకోవాలి ప్రజలు ఎంతవరకు పెరుగుతూంటారో తమకు తెలుసు. ఏ ప్రభువైనా రాజ్యాంగానికి ప్రభువే కాని ప్రజాభిప్రాయానికి మాత్రంగాదు. ఇదే నా ముఖ్యమైన ఉద్దేశం!" అని రాజుకు నమస్కరించాడు ప్రజాసేవకుడైన దారా. వెంటనే "ప్రజాసేవకుడు దారాకు జై - జై" అని ధ్వనులు మిన్నుముట్టాయి.

స్వీకారం

అజిత్ కేశవ్ ప్రకాశరావు
జాతీయత
రచయిత:
శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు
వెల: రు 4-0-0

* * *

ఆఫ్రికా జాతీయోద్యమము
రచయిత: శ్రీ దిగవల్లి వేంకటకృష్ణరావు
వెల: రు. 4-0-0

* * *

భారతదేశములో శిశురక్షణ
రచయిత: డాక్టర్ టి ఆచార్
వెల: రు 1-8-0

* * *

స్వామి - స్నేహితులు
రచన: శ్రీ ఆర్. కె. నారాయణ్
అనువాదం: శ్రీ శ్రీనివాస చక్రవర్తి
వెల: రు 2-0-0

* * *

ఆరోగ్యమే మహాభాగ్యము
రచన:
డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణశాస్త్రి
వెల: 80 న. పై

* * *

సంఘజీవనం
రచన:
డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణశాస్త్రి
వెల: రు. 1-0-0

* * *

పండుగల పాటలు — (కథలు)
రచయిత: శ్రీ "ఎల్లోరా"
వెల: 68 న. పై.
వైపుస్తకాలన్నిటికి
ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ

* * *

స్మృతిమందిర్ (నవల)
రచయిత: డా॥ పి. రామమూర్తి
వెల: రు 8-0-0
ప్రతులకు: గంగాబిల్లి కేమన్స్
పి. బి. 122, గుంటూరు.

* * *

ప్రభంజనము (రు 1-0-0)
సర్జనము (రు 1-0-0)
రచయిత: కవిశేఖర, కవితావిశారద
శ్రీ జ్ఞానానంద కవి
ప్రతులకు: రచయిత పేర మెక్లాడ్ ఉన్నతి పాఠశాల, కాకినాడ అని వ్రాయాలి.

* * *

లంకెల బిందెలు (నాటకం)
రచయిత: శ్రీ కొడాలి గోపాలరావు
వెల: రు. 1-50
ప్రతులకు: రఘు బుక్‌షాప్, మెయిన్ రోడ్, తెనాలి.

* * *

సుఖమా-సుందరీ (నవల)
రచయిత:
శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు
వెల: 2-0-0
ప్రతులకు: కవితా బిల్లి కేమన్స్, విజయవాడ-2.

* * *

జీవిత ప్రవాహం
రచయిత: శ్రీ పి. వి. రత్నం
వెల: రూ. 8-50
ప్రతులకు: జయాబిల్లి కేమన్స్
విజయవాడ - 2.

* * *

రాగవాసిష్ఠం (నాటకం)
రచయిత: శ్రీ బోయి భీమన్న
వెల: రు 2-25
ప్రతులకు: సంస్కృతీ సంరక్షణ సమితి 115/2 ఆర్. టి. విజయనగర కాలనీ, కుత్బుల్లాపుర్, హైదరాబాద్.

* * *

ఆంధ్ర పైలెట్స్
(తెలుగు పక్ష పత్రిక)
49, పెరియన్న ముదలీవీధి,
మద్రాసు-1.
సంపాదకులు:
శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్
సంవత్సరం చందా: రు. 3-12-0 లు

అజయ్ ఘోష్

(గత సంచిక తరువాయి)

ఎదుర్కొనటానికి ప్రజా సోషలిస్టు పార్టీ డి. నాగీ నాయకులిచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఆగస్టు 26 తేదీన "హిందూ" పత్రిక విలేఖరి ఇలా వ్రాశాడు:

"ఇవాళ సాయంత్రం ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో ప్రసంగించారు. ఇవాళలాగా ఎప్పుడూ పార్లమెంటరీ పార్టీ అంత విచ్ఛిన్నంగా ఎరుగలేదు... ఈ పాటిలాగా మునెన్నడూ ప్రధాని నెహ్రూ అలాంటి విచ్ఛిన్నతనాన్ని పార్టీలో ఎదుర్కొనలేదు."

అందుచే, ప్రమాదం తీవ్రమైనదయినా ప్రజాతంత్రంపైన ఈ దాడిని త్రిప్పికొట్టవచ్చుననే భావం పెంపొందింప చేయడం అవసరం. సెక్రెటేరియట్ (బంబెత్తు పోకడ) ను అన్ని విధాలా వదలి కమ్యూనిస్టు పార్టీ ప్రజాతంత్ర శక్తులన్నిటినీ కాంగ్రెసు వాదులతో సహా ఐక్యపరచడానికి, భారత రాజ్యాంగ చట్టాన్ని పార్లమెంటరీ వ్యవస్థను నిలబెట్టడానికి ద్విగుణీకృత ప్రయత్నాలు చేయాలి. ఇది అత్యావసర కర్తవ్యం దీనికి ఎట్టి ఆలస్యం. సంయుక్త ధోరణి, గాఢతరం పనికిరాదు.

బ్రహ్మాండమైన ప్రజాసమీకరణ, దానికి తోడుగా ఈ విశాల ప్రజాతంత్రశక్తుల అండా, కాంగ్రెసు అధిష్ఠానవర్గం జోక్యం కలుగకుండేటట్లు 50 శాతాలకు పైగా ఆపగల్గింది. మన జాతీయ ఉద్యమంలోని ప్రజాతంత్ర మూలాలను సంప్రదాయాలను కమ్యూనిస్టుపార్టీ కాపాడి మందుకు కొనసాగించుతున్నది కమ్యూనిస్టు పార్టీయే నన్న వైశిష్ట్యం పెరిగింది. ఇంకా ఎక్కువ ఉత్సాహంతో, పట్టుదలతో దెబ్బకొట్టగల శక్తితో ఈ వైశిష్ట్యం ఆధారంచేసుకొని మన ఉద్యమాన్ని నిర్మించాలి విజయానికి, ప్రజాతంత్రం పురోగమించడానికి ఇదే మార్గం.

(ఆగస్టు 11)

నేటి ప్రపంచం

(44 వ పేజీ తరువాయి)

ఘాటుగా విమర్శించాయి. గౌతమాలాలో అంతకుముందున్న ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని కూలద్రోసి ఆర్మాస్ నియంతృత్వాన్ని తెచ్చిపెట్టినట్లే మిగతా అన్ని రాష్ట్రాలలోనూ అమెరికా అటువంటి నియంతలను ఎక్కించే ప్రమాదం వుందని హెచ్చరించారు వెనిజులా కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రకటన చేస్తూ, క్యూబా, వెనిజులాలలో జోక్యం కల్పించుకునేందుకు సన్నద్ధమైన అమెరికా ప్రభుత్వమూ, దాని చెప్పుచేతులలో నడవబడే దక్షిణ అమెరికా ప్రభుత్వాలు జాగ్రత్తలు, అమెరికా విలన విధానానికి వ్యతిరేకంగా ఈ రెండు దేశాలకు అనుకూలంగా పెల్లుబుకుతున్న అనంతమైన ప్రజాబలానికి తుత్తునియలు కాకుండా జాగ్రత్త పడుతుంది. ఈ క్షణంలోనే ఈ విధానాలకు అంతిమవుతుంది" అని చెప్పింది.

అమెరికా ఖండానికే తలవంపులు తెచ్చిపెడుతున్న దక్షిణ అమెరికా నియంతృత్వ ప్రభుత్వాలకు స్వస్తి చెప్పాలని ఉరుగ్వే పార్లమెంటు ఒక తీర్మానం చేసింది నికరాగ్వా, డొమినికన్ రిపబ్లిక్, హైతీ ప్రతినిధులను అమెరికన్ రాష్ట్రాలనుండి బహిష్కరించాలంటూ పార్వాడార్ లా అర్జెంటీనా మహాసభ ఆంటియాగో సమావేశానికి విజ్ఞప్తి చేసింది. అలాగే ఈక్వెడార్ నామమాత్రపు పార్టీ నాయకుడొకరు ఈ సమావేశాన్ని నిరసించి విమర్శించారు. కాంటియాగో సమావేశంద్వారా క్యూబాకూ తిరిగి గౌతమాలా తుత్రను పునరాక్రమణం చేయడానికి దుండగులెవరో తయారవుతున్నారని కారకాస్‌నుండి నికరాగ్వా విప్లవకారులకు డోకర్ హెచ్చరించారు. కాంటియాగో పిడేశాంక మంత్రుల సమావేశంలో క్యూబా పిడేశాంక మంత్రి అమెరికా చర్యలను ఖండించారు.

అధికంగా దక్షిణ అమెరికా అంటూ నేడు ఉత్తరఅమెరికా ఇనుప సంకెళ్ళను త్రుంచలుకొట్టి స్వేచ్ఛాపథం వైపు పురోగమించాలని ప్రజలవాంఛ బస్సుదులోంది.

ఆగస్టు 21 —ప్రసాద్

కృష్ణాజిల్లా హోమియో వైద్య సంఘ ప్రధాన కార్యదర్శి డా॥ మానవ కొడ్డి నాగభూషణరావు గారిని, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్న సందర్భమున వారి మిత్రబృందము సన్మానపత్రి జరిపారు. డాక్టరు యం. సుబ్రహ్మణ్యరావు అధ్యక్షత వహించారు.